# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 31-08-2025 సమయం : సాయంకాలం 6 గం. 10 ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.
- ❖ వర్క్ ఫ్రమ్ హోం ద్వారా గ్రామ స్థాయిలోనూ ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.
- ❖ రైతులకు సమయం, డబ్బు ఆదా చేయడంలో డ్రోన్ వ్యవస్థ కీలకంగా మారిందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.
- ❖ వాయువ్య బంగాళాఖాతంలో మరో రెండు రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

==========================

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ.. ఆత్మనిర్భరత మార్గంలో వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈరోజు ఆకాశవాణి ద్వారా “మన్ కీ బాత్” కార్యక్రమంలో ప్రధానమంత్రి తన మనసులోని ఆలోచనలను ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా పండుగల సీజన్ కొనసాగుతున్న తరుణంలో స్వదేశీ ఉత్పత్తులనే వినియోగించాలని సూచించారు. బహుమతులు, దుస్తులు, అలంకరణ సామగ్రి కొనుగోలు చేసేటప్పుడు స్వదేశీయంగా తయారైన వాటికే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. దైనందిన జీవితంలోని ప్రతి అవసరంలో స్వదేశీ ఉత్పత్తులే ఉండాలని ప్రధానమంత్రి సూచిస్తూ...

(వాయిస్ 27 సెకన్లు)

==========================

యూపీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ‘ప్రతిభా సేతు’ పోర్టల్‌ను తీసుకువస్తున్నామని ప్రధానమంత్రి ఈ రోజు జరిగిన “మన్ కీ బాత్” కార్యక్రమంలో వెల్లడించారు. యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షల్లో చివరి దశ వరకూ వెళ్లి తుది జాబితాలో చోటు దక్కించుకోని ప్రతిభావంతులైన 10 వేల మంది అభ్యర్థుల వివరాలను ఈ పోర్టల్లో ఉంచుతామని

తెలిపారు. తద్వారా వీరికి ప్రైవేటు సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ పోస్టల్ దోహదపడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ప్రధానమంత్రి వెల్లడిస్తూ...

(వాయిస్ 35 సెకన్లు)

=========================

ఉచిత రేషన్ పంపిణీకి దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా నందివెలుగులో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి "స్మార్ట్ రేషన్ కార్డుల"ను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... గ్రామ స్వరాజ్యం సాధించిన నాడే నిజమైన స్వరాజ్యం సాధించినట్లు అన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. వర్క్ ఫ్రమ్ హోం ద్వారా గ్రామ స్థాయిలోనూ ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా కోటి 46 లక్షల మందికి స్మార్ట్ రేషన్ కార్డ్ లను అందిస్తున్నామని, తద్వారా నాలుగు కోట్ల మందికి పైగా ప్రజలకు రేషన్ కార్డు సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.

విరామం

=========================

వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం అన్ని విధాలా రైతులకు శ్రేయస్కరమని, పెట్టుబడిని గణనీయంగా తగ్గించేందుకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగపడుపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశె ట్టి సుభాష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రామచంద్రపురం, కే.గంగవరం మండలాలకు కిసాన్ డ్రోన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర వైపు అడుగులు వేస్తోందని, దీనిలో భాగంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకు వచ్చిందన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను జోడిస్తూ.. పెట్టుబడి ఖర్చులను, కార్మికుల సమస్యను అధిగమించే దిశగా ముందుకు సాగుతోందన్నారు. రైతులకు సమయం, డబ్బు ఆదా చేయడంలో డ్రోన్ వ్యవస్థ కీలకంగా మారిందన్నారు. డ్రోన్‌లు ముఖ్యంగా కష్టమైన ప్రదేశాలలో, పెద్ద పొలాలలో విత్తనాలను వేగంగా, సమర్థవంతంగా చల్లగలవన్నారు.

=========================

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా రహదారులు, కాలువలు, పింఛన్లు, గృహాలు, భూ సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ వినతులపై తక్షణమే స్పందిస్తూ.. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు సాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, ఎరువులు, విత్తనాల లభ్యతపై తమ సమస్యలను వివరించడంతో, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

=========================

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెలా తన మనసులోని భావాలను ప్రజలతో పంచుకొనే మన్ కి బాత్ కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా వాసులు ఈరోజు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీనివాస్ లు పాత్రికేయులతో మాట్లాడుతూ... స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలన్న ప్రధానమంత్రి పిలుపుతో కుటీర పరిశ్రమలతో పాటు దేశీయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కలుగుతుందన్నారు.

(వాయిస్ 27 సెకన్లు)

==========================

ఉపరితల ఆవర్తనం పశ్చిమ బెంగాల్-ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 1.5 నుండి  5.8 కిలోమీటర్ల మధ్య కొనసాగుతూ ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. వాయువ్య బంగాళాఖాతంలో సెప్టెంబర్ 2 నాటికి అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి బి.శేఖర్ వెల్లడించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ మీదుగా దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయని ఆయన వివరిస్తూ...

(వాయిస్ 28 సెకన్లు)

==========================

==========================